# ANDHRA PRADESH PANCHAYAT RAJ DIPLOMA ENGINEERS ASSOCIATION

(Recognised by Govt. of AP vide G.O. Ms. No. 598, Dated: 08.09.1980)

President
Er. SK RIYAZ AHAMED
Cell : 98859 30039

Finance Secretary
Er. A. RAMBABU
Cell : 80080 42999

General Secretary
Er. G. HANUMANTHA RAO
Cell : 94902 34250


## 11-12-2016న రాష్ట్ర కార్యవర్గ సమావేశము మినిట్స్

ఎ.పి. పంచాయితీరాజ్ డిప్లొమా ఇంజనీర్ల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశము 11.12.2016వ తేది ఉదయం 11 గంటలకు ఇంజనీర్-ఇన్-చీఫ్ కార్యాలయం సమావేశపు మందిరం, విజయవాడలో జరిగింది.

వివిధ జిల్లాల నుండి విచ్చేసిన కార్యవర్గ సభ్యులకు ప్రధాన కార్యదర్శి ఆహ్వానం పలుకుతూ సమావేశానికి అధ్యక్షత వహించాల్సిందిగా సంఘం అధ్యక్షుడిని కోరారు.

31 డిమాండ్ల పత్రంపై ఇఎన్‌సి ఇచ్చిన వివరణలు, ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలపై అధ్యక్షుడు వివరించారు. 23.10.2016న ఆఫీసు బేరర్ల మీటింగులో తీసుకొన్న నిర్ణయం మేరకు 17.11.2016న ధర్నాకు నోటీసు ఇచ్చామన్నారు. ప్రతిస్పందనగా డిమాండ్లను పరిపూర్తి చేస్తామని ఇఎన్‌సి వ్రాతపూర్వకంగా తెలియజేశారన్నారు. దీనిపై చర్చించిన అనంతరం 'ధర్నా' కార్యక్రమాన్ని వాయిదా వేయడం జరిగిందన్నారు.

28.10.2016న రాష్ట్ర ముఖ్యమంత్రిని జెఎసి నాయకుల సమక్షంలో కలిసి రెండు ప్రధాన సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. పంచాయితీరాజ్ శాఖ మంత్రితో సమావేశం ఏర్పాటు చేసుకొని పరిష్కరించుకోవాలని ముఖ్యమంత్రి సూచించగా ఆ మేరకు మంత్రిగారిని సమావేశము కొరకు తేది ఇవ్వాలని కోరామని తెలిపారు. అడ్‌హక్ ఎ.ఇ.లకు పే ప్రొటెక్షన్, ఎ.ఇ.గా ప్రమోటైన 10 సంవత్సరాలలోపు సర్వీసు ఉన్న వర్క్ ఇన్స్‌పెక్టర్‌లకు పే ప్రొటెక్షన్, ఫిక్స్‌డ్ పే + డి.ఎ. ఉద్యోగులకు 10వ పిఆర్‌సి వర్తింపు అంశాలపై అధ్యక్షుడు పరిస్థితిని తెలియజేశారు.

ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, సమస్యలు పరిష్కరించడానికి నిర్దిష్టమైన కార్యాచరణ రూపొందించుకోవాలని తెలిపారు. జిల్లా బాధ్యులు ఇ.సి. సమావేశాలకు వరుసగా హాజరు కాకపోతే నిబంధనావళి ప్రకారం వారు పదవులు కోల్పోతారని తెలిపారు. రూ. 200 సభ్యత్వం చేర్చుకోవడంలో జిల్లా శాఖలు కృషి చేయాలన్నారు. ప్రతి సంవత్సరం జనరల్ బాడీ, ఏడాదికి మూడుసార్లు ఇ.సి. సమావేశాలు నిర్వహించాలని జిల్లా యూనిట్‌లు మినిట్స్ రికార్డు చేసి రాష్ట్ర సంఘానికి వ్రాత పూర్వకంగా ఇవ్వాలని కోరారు.

ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.ఎల్. సోమయాజులు మాట్లాడుతూ, సి.సి. రోడ్ల నిర్మాణంలో మూడవ పార్టీ క్వాలిటీ కంట్రోల్‌ని ఆమోదించకూడదన్నారు. జోన్-1లో సి.సి. రోడ్ల నాణ్యతపై వస్తున్న ఫిర్యాదుల పట్ల ప్రత్యేకంగా దృష్టి పెట్టి ఎ.ఇ.లను ప్రమాదం నుండి కాపాడాలన్నారు. వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ, వార్షిక సమావేశం నిర్వహించి రెండు ప్రధాన సమస్యలను పరిష్కరించుకొనే విధంగా ప్రయత్నించాలన్నారు.

వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసు ఐటిఐ వర్క్ ఇన్స్‌పెక్టర్స్‌లందరికీ 1986 పిఆర్‌సిలో 1010 స్కేలు ఇవ్వడానికి కృషి చేయాలన్నారు. కృష్ణాజిల్లాలో జనరల్ బాడీ నిర్వహించాలని కోరారు.

సమావేశంలో వైస్ ప్రెసిడెంట్ ప్రసాదరావు, విజయనగరం జిల్లా అధ్యక్షులు కె.వి. రామారావు, విశాఖపట్నం జిల్లా కార్యదర్శి డిఎస్‌కె ప్రకాశరావు, తూర్పు గోదావరి జిల్లా ఆర్థిక కార్యదర్శి లక్ష్మీపతిరాజు, పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు

కె.ఎ. సుబ్బారావు, కృష్ణా జిల్లా అధ్యక్షులు జి. సోమేశ్వరరావు, సహాధ్యక్షులు నాగేశ్వరరావు, గుంటూరు జిల్లా అధ్యక్షులు పి. గోపాలకృష్ణ, ప్రకాశం జిల్లా అధ్యక్షులు పి. సుబ్రహ్మణ్యం, చిత్తూరు జిల్లా కార్యదర్శి వెంకటాచలం, అనంతపురం జిల్లా అధ్యక్షులు జగదీష్, వైఎస్ఆర్ కడప అధ్యక్షులు హబీబ్, కార్యదర్శి ఈశ్వరయ్య, కర్నూలుజిల్లా అధ్యక్షులు మోహన్, హెచ్ఓడి విజయవాడ అధ్యక్షులు ఎన్.వి. ఆంజనేయులు తదితరులు మాట్లాడారు.

రాష్ట్ర కార్యవర్గం ఈ క్రింది తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించింది.

1) జనరల్ బాడీ సమావేశం జరపడానికి రాష్ట్ర ఆఫీసు బేరర్ల కమిటీ నిర్ణయించాలి.
2) ప్రతి ఒక్క సభ్యుడు విధిగా నెలకు రూ. 200 సభ్యత్వం చెల్లించే విధంగా జిల్లా బాధ్యులు కృషి చేయాలి.
3) వరుసగా మూడు సమావేశాలకు హాజరుకాని వ్యక్తులందరి పై నిబంధనావళి ప్రకారం చర్యలు చేపట్టాలి.
4) సిసి రోడ్ల నిర్మాణంలో స్లాక్ సిమెంటుకు బదులు ఓపిసి వాడటానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఇఎన్సిని కోరాలి.
5) ప్రతి ఎ.ఇ.కి శాశ్వత ప్రాతిపదికన ఇద్దరు టెక్నికల్ అసిస్టెంట్స్ నియమించాలి.
6) ప్రతి ఎ.ఇ.కి జీతంతో పాటు ప్రతి నెలా ఎఫ్టిఎ చెల్లించాలి. ఎమ్జిఎన్ఆర్ఇ జిఎస్ పనులు చేస్తున్న ఎ.ఇ.లకు నెలకు రూ. 3000 ప్రయాణభత్యం ఇవ్వాలి.
7) 3% అడ్మినిస్ట్రేటివ్ నిధుల నుండి ప్రాధాన్యతగా టెక్నికల్ అసిస్టెంట్స్‌కు జీతాలు ఇవ్వాలి.
8) పనులు పూర్తయి 24 నెలలు కాలం గడిచిన తర్వాత 5% విత్‌హోల్డ్ చేసిన మొత్తాన్ని తిరిగి చెల్లించిన తర్వాత ఆ పనులను సోషల్ ఆడిట్ చేయరాదు.
9) 1986 పిఆర్సి ప్రకారం రూ. 1010-1800 స్కేలును ఐటిఐ వర్క్ ఇన్స్పెక్టర్లందరికీ వర్తింపజేయాలి.
10) క్యూసి సర్టిఫికెట్ కోసం పెండింగులో వుంచిన 5% పేమెంట్‌ను చెక్‌మెజర్ చేసిన డిప్యూటీ ఇ.ఇ. చేతనే ఎమ్. బుక్‌లో సర్టిఫికెట్‌ను రికార్డు చేయించి పేమెంట్ రిలీజ్ చేయాలి.
11) ఎమ్జిఎన్ఆర్ఇజిఎస్ పనులను నిబంధనల మేరకు ఇ.ఇ.లు, ఎస్.ఇ.లు తప్పక ఇన్స్పెక్షన్ చేసి రిపోర్టులు ఇవ్వాలి.
12) సిమెంటు కాంక్రీట్ రహదారులకు క్యూరింగు పీరియడు తరువాతనే పేమెంటు ఇచ్చేటట్లు ఆదేశాలివ్వాలి.
13) పిఆర్ఇఎస్ రూల్సుకు ఎ.ఇ. గెజిటెడ్ పోస్టును చేర్చి అమెండ్‌మెంటు త్వరితగతిన ఇవ్వాలి.
14) ఏ ఒక్క పోస్టు తగ్గకుండా పిఆర్ఐ & పిఐయు డివిజనులను కలపాలి. అన్ని డివిజనులు, సబ్ డివిజనులకు సమానమైన పనిని కల్పించాలి.

ప్రధాన కార్యదర్శి

అధ్యక్షుడు

కాపీ టు: రాష్ట్ర కార్యవర్గ సభ్యులందరికీ

సంఘం వెబ్‌సైట్‌లో ఉంచబడెను.